https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 68 సోమవారం 13-07-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

# నేడు దేవాదులకు సీఎం

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులతో కలిసి పరిశీలన**

**భూసేకరణ, ఇతర అంశాలపై అక్కడే సమీక్ష**

**తర్వాత హైదరాబాద్‌లో రాష్ట్ర ఎంపీలతో భేటీ**

**అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులకు ఆహ్వానం**

**రాష్ట్రానికి అందాల్సిన నిధులు, ప్రాజెక్టుల**

**అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తే అంశంపై చర్చ**

**కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ!**



**హైదరాబాద్, జూలై 12**
దేవాదుల ప్రాజెక్టు పురోగతి, నీటి విడుదల, ఇంకా చేపట్టాల్సిన పనులను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రాజెక్టు పర్యటనకు వెళుతున్నారు. ఆయనతో పాటుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర శాఖల మంత్రులు పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, సీతక్క కూడా వెళ్లనున్నారు. ఆదివారం సీఎం నివాసంలో జరిగిన భేటీలో దేవాదుల పరిశీలన, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బీఆర్ఎస్ నేతల విమర్శలు, కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా సోమవారం దేవాదులకు వెళ్లాలని నిర్ణయించారు. ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం రిజర్వాయర్లను నింపే కార్యక్రమం జరుగుతోంది. ఈ నెల 18 కల్లా ప్రాజెక్టు కింద ఉన్న అన్ని రిజర్వాయర్లను నింపాలని సాగునీటి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఆ కార్యక్రమం పురోగతితోపాటు దేవాదుల పంపుహౌస్, ఇన్‌టేక్ వెల్ పనుల పురోగతిని, నీటి తరలింపు సామర్థ్యాన్ని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పరిశీలిస్తారు. అలాగే ఏఐబీపీ పథకం కింద నడుస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపైనా అక్కడే సమీక్ష నిర్వహించనున్నారు. దేవాదుల పర్యటన అనంతరం సీఎం, మంత్రులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

**తెలంగాణ ఎంపీలతో ప్రత్యేక భేటీ**
ఈ నెల 20 నుంచి పార్లమెంటు వానాకాల సమావేశాలు మొదలవుతున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలతో భేటీ ఏర్పాటు చేశారు. దేవాదుల నుంచి తిరిగి వచ్చాక ప్రజాభవన్‌లో నిర్వహించే సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారు. దీనికి కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు, బీజేపీ, ఎంఐఎం లోక్‌సభ సభ్యులను, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులను ఆహ్వానించారు. భేటీలో వివిధ ప్రాజెక్టులు, కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలను ఎంపీలకు అందిస్తారు. నిధుల సాధనకు కార్యాచరణపై చర్చిస్తారు. ఈ సమావేశం అనంతరం భట్టి నివాసంలో కాంగ్రెస్ ఎంపీలతో రేవంత్, భట్టి ప్రత్యేకంగా డిన్నర్ భేటీ నిర్వహించనున్నారు. ఏయే ఎంపీలు, ఏయే అంశాలపై పార్లమెంటులో మాట్లాడాలనే దానిపై దిశానిర్దేశం చేయనున్నారు.

## 'కాళేశ్వరం' పునరుద్ధరణలో
# సర్కారు విఫలం

**ఎన్‌డీఎస్‌ఏ సిఫారసులను అమలు చేయలేదేం?**

**కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరడం లేదేం?**

**సీఎంకు బహిరంగ లేఖలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రశ్న**



**హైదరాబాద్, జూలై 12**
కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండు న్నరేళ్లు గడచిపోయినా జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ ) సిఫారసులను ఎందుకు అమలు చేయలేదని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి రాసిన బహిరంగ లేఖలో ప్రశ్నించారు. ఆ సిఫారసులను అమలు చేయకపోవడం వల్లే సాగు, తాగునీటి సంక్షోభం ఏర్పడిందన్నారు. ప్రాజెక్టు జియోటెక్నికల్, జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్, హైడ్రాలిక్ డిజైన్ పరీక్షలు నిర్వహించాలని రెండేళ్ల కిందట ఎన్‌డీఎస్‌ఏ సిఫారసు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే మూడు బ్యారేజీలను వినియోగించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి పునరుద్ధరించడం పోయి సీఎం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. విజిలెన్స్ కమిషన్, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కుమ్మక్కవడం వల్లే ఆయా కమిషన్ల సిఫారసులను అమలు చేయడం లేదని ఆరోపించారు. విజిలెన్స్ కమిషన్ సిఫారసులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్‌డీఎస్‌ఏ , సీడబ్ల్యూసీ వంటి సంస్థలు ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా సాంకేతిక అంశాలపై మాత్రమే దిశానిర్దేశం చేస్తాయని వివరించారు. సీఎం రేవంత్ మాత్రం మొత్తం ప్రాజెక్టు పునరుద్ధరణ బాధ్యత ఎన్‌డీఎస్‌ఏ పై నెట్టివేసేలా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమేనని విమర్శించారు. 'బ్యారేజీలకు ప్రమాదం తలెత్తకుండా ఉండాలంటే గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్‌డీఎస్‌ఏ సూచించింది.

# చిల్లర లేకుంటే.. బస్సు దిగిపోండి!

**కర్ణాటక రవాణా మంత్రి సురేశ్‌నే దింపేసిన కండక్టర్**



**బెంగళూరు, జూలై 12**
బస్సు ప్రయాణాల్లో రోజువారీగా ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించేందుకు కర్ణాటక రవాణా మంత్రి భైరతి సురేశ్ ఓ సాధారణ ప్రయాణికుడి అవతారం ఎత్తారు. శనివారం రాత్రి బెంగళూరులో వెంట కాన్వాయ్, గన్‌మెన్లు, అధికారులు ఎవరూ లేకుండా, మాస్కు ధరించి.. పలు బస్సుల్లో ప్రయాణించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 10కి పైగా బీఎంటీసీ బస్సుల్లో, వివిధ మార్గాల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఓ బస్సు ఎక్కిన మంత్రి.. భూపసంద్ర నుంచి హెబ్బాళకు రెండు టికెట్లు ఇవ్వాలని కండక్టర్‌కు రూ.100 నోటు ఇచ్చారు. కండక్టర్ రూ.12 చిల్లర ఇవ్వాలని అడిగాడు. చిల్లర లేదని మంత్రి చెప్పగా.. టికెట్‌కు సరిపడా చిల్లర లేకుంటే, బస్సు దిగాలని గట్టిగానే చెప్పాడు. దీంతో మంత్రి బస్సు దిగిపోయారు. సదరు కండక్టర్, డ్రైవర్లను సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

# 117 స్థానాలతో మళ్లీ అధికారంలోకి వస్తాం

**ఎక్కడెక్కడ గెలుస్తామో గుర్తించాం.. ఆలస్యమైనా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం**

**బీఆర్ఎస్ భవిష్యత్తు లేదు: మంత్రి కోమటిరెడ్డి**



**నార్కట్‌పల్లి, యాదాద్రి, జూలై 12**
రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో 117 నియోజకవర్గాల్లో విజయం సాధించి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తిరిగి అధికారంలోకి వస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఎక్కడెక్కడ గెలుస్తామో గుర్తించామని తెలిపారు. కేంద్ర పథకం 'సేతుబం?ధన్' కింద రూ.76 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులతో తెలంగాణలోనే తొలిసారిగా.. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్మించనున్న ఆర్‌వోబీకి ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎ?సకి గతమే తప్ప భవిష్యత్తు ఉండదన్నారు. ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో 30నుంచి 40 స్థానాలకే పరిమితమవు తుందన్నారు. పునర్విభజనతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో ఆరు వరకు నియోజకవర్గాలు పెరుగుతాయన్నారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో హ్యామ్ పథకంలో ప్యాకేజీ-1 రూ.339.59 కోట్లు, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి వద్ద ప్యాకేజీ-2లో 358.18 కోట్లతో రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశా రు. ఇవి పూర్తయితే నకిరేకల్, భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు రవాణా సౌకర్యాలు మెరు గుపడతాయని ఆయన పేర్కొన్నారు. హామీల అమలులో జాప్యం జరిగినా, అన్నిటినీ తీరుస్తున్నామన్నారు. కేసీఆర్ రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టినా ఆలేరు, భువనగిరికి రెండు కాల్వలు తవ్వలేదన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు తాను కొట్లాడి మంత్రి పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కాగా, యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో నాయకులు, ప్రజాప్రతినిధులు క్రేన్ సాయంతో భారీ గజమాలను తెచ్చి మంత్రికి స్వాగతంపలికేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో క్రేన్ నుంచి గజమాల ఆకస్మికంగా తెగిపడింది. త్రుటిలో ప్రమాదం తప్పింది.

## 15వ రోజుకు చేరిన
# వాంగ్‌చుక్ నిరాహార దీక్ష

**ఆయన ఆరోగ్యం మరింత క్షీణించిందన్న వైద్యులు**



**ఢిల్లీ, జూలై 12:**
పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు ఆదివారంతో 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరసనల్లో భాగంగా ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 15వ రోజుకు చేరడంతో, ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినట్లు వైద్యులు తెలిపారు. వైద్యుల నివేదిక ప్రకారం.. వాంగ్‌చుక్ రక్తపోటు (బీపీ) తీవ్రంగా పడిపోయింది. దీక్ష ప్రారంభమైనప్పటి నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆయన 7.8 కిలోల బరువు తగ్గారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. వాంగ్‌చుక్‌తో పాటు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎ?సఏ) ప్రతినిధులు కూడా ఈ దీక్షలో పాల్గొన్నారు. జూలై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా పార్లమెంట్ మార్చ్ నిర్వహించనున్నట్లు నిరసనకారులు ప్రకటించారు.

## తొలగింపు కాదు..
# సస్పెన్షనే!

**'అరెస్టయిన ప్రధాని, సీఎంలపై వేటు' బిల్లులో జేపీసీ కీలక మార్పులు**

**శాశ్వత ఉద్వాసన ఉండదు..**




**న్యూఢిల్లీ, జూలై 12:**
అవినీతికి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఓ కీలక బిల్లుపై ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో పార్లమెంటరీ సంయుక్త సంఘం(జేపీసీ) ఐదు ప్రధాన మార్పులు సూచించింది. తీవ్ర నేరాల ఆరోపణలతో ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రులు 30 రోజులకుపైగా నిర్బంధంలో ఉంటే.. వారు స్వచ్ఛందంగా రాజీనామా చేయకుంటే 31వ రోజు ఆటోమేటిగ్గా వారిపై తొలగింపు వేటు పడుతుందని కేంద్రం తీసుకొచ్చిన బిల్లును గత ఏడాది పార్లమెంటు సమావేశాల్లో విపక్ష ఇండీ కూటమి తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకే ఈ క్రూర బిల్లును తీసుకొచ్చారని ఆరోపించాయి. ప్రభుత్వ అధీనంలోని దర్యాప్తు సంస్థలు ఆయా నిబంధనలను దుర్వినియోగం చేసే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశాయి. బిల్లుపై అధ్యయనానికి ఏర్పాటుచేసిన జేపీసీలో భాగమయ్యేందుకు చాలా పార్టీలు నిరాకరించాయి కూడా. ఈ నేపథ్యంలో ప్రధాని, సీఎంలు, కేంద్ర మంత్రులను శాశ్వతంగా తొలగించడం అనే పదం స్థానంలో.. వారు 'సస్పెన్షన్'లో ఉంటారన్న పదం చేర్చాలని పార్లమెంటరీ కమిటీ తాజాగా సిఫారసు చేసింది.

## సీఎం, టీపీసీసీ చీఫ్ తర్వాత..
# నేనే నంబర్ త్రీ..!

**మా డాడీ ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా**

**రాహుల్ గాంధీకే కాదు.. ఎవరికైనా చెప్పుకో !**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి తిట్ల దండకం**

**సోషల్ మీడియాలో శివచరణ్‌రెడ్డి ఆడియో వైరల్**



**మన్సూరాబాద్, జూలై 12**
'రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తర్వాత నేనే నంబర్ త్రీ.. మా డాడీ ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా.. రాహుల్ గాంధీకి చెప్పుకుంటవా.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో..!' అంటూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ... మిగతా 2లో...

## దొడ్డు ధాన్యం వేలానికి
# సర్కారు అనుమతి

**టెండరు ద్వారా 10.40 లక్షల టన్నులు అమ్మాలని నిర్ణయం**



2

# హిట్లర్ తరహాలో రేవంత్ హంతక భాష

**నీళ్లడిగిన రైతులను రాయి కట్టుకొని దూకమంటారా?**

**పంటలకు మా రక్తం చల్లుతానంటారా?**

**సీఎంకు.. షాబాద్ నరహంతకుడికీ తేడా లేదు: హరీశ్**



**హైదరాబాద్,జూలై 12:**
ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి జుగుప్సాకరంగా మాట్లాడటం ఎప్పుడూ చూడలేదని.. తనకు హిట్లర్ ఆదర్శమన్న రేవంత్‌రెడ్డి అదే తరహాలో హంతక భాష మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం మాటల్లో అబద్ధాలు, బూతులు, శాడిజం.. ఈ మూడు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నా యన్నారు. రైతులు సాగునీరు అడిగి తే.. దిగమను, రాయికట్టుకొని దూకమను అని మాటాడటం దుర్మార్గమని మండిపడ్డారు. నీళ్లివ్వాలని అడుగుతున్న బీఆర్ఎస్ నేతల రక్తాన్ని పంటలపై చల్లాలంటూ శాడిస్టులా మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్షాల రక్తం కావాలంటున్న రేవంత్‌రెడ్డికి.. షాబాద్‌లో ఆరుగురిని కిరాతకంగా చంపిన నరహంతకుడు రాజ్‌కుమార్‌కు పెద్దగా తేడా కనిపించడంలేదని వ్యాఖ్యానించారు. 'నన్ను జైల్లో పెడితే మీ కసి తీరుతుంది అనుకుంటే.. మీరు నారక్తం అడిగినా, నన్ను జైల్లో వేసినా.. దానికి వంద శాతం సిద్ధంగా ఉన్నా'నని, పంతాలకుపోయి రైతుల పంటలను ఎండబెట్టొద్దన్నారు. తక్షణమే కన్నెపల్లి, దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో నడిపించి రాష్ట్రాన్ని కరువు బారి నుంచి కాపాడాలని, ఆ క్రెడిట్ అంతా మీరే తీసుకోండని కోరారు.

## కిలోమీటరుకు
# 314 కోట్లు..!

**భారీగా పెరిగిపోతున్న**

**మెట్రో రైలు ఫేజ్-2 అంచనా వ్యయం**

2



### సీఎం, టీపీసీసీ చీఫ్ తర్వాత..

# నేనే నంబర్ త్రీ..!

**మా డాడీ ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా**

**రాహుల్ గాంధీకే కాదు.. ఎవరికైనా చెప్పుకో !**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడి తిట్ల దండకం**

**సోషల్ మీడియాలో శివచరణ్‌రెడ్డి ఆడియో వైరల్**




**మన్సూరాబాద్, జూలై 12**
'రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తర్వాత నేనే నంబర్ త్రీ.. మా డాడీ ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా.. రాహుల్ గాంధీకి చెప్పుకుంటవా.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో..!' అంటూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, ఆమె కుటుంబ సభ్యులపై తిట్లదండకం ఎత్తుకున్నారు. ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు నేరుగా ఫోన్ చేసి శివచరణ్ రెడ్డి బెదిరించినట్లుగా ఉన్న ఓ కాల్ రికార్డింగ్ ఆడియో ఆదివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలిగా నియమితులైన ఈశ్వరమ్మ శనివారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆమె మద్దతుదారులు ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిసరాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీల్లో తన తండ్రి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఫొటో ఎందుకు పెట్టలేదంటూ శివచరణ్‌రెడ్డి.. ఆమె కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ముప్పై ఏళ్లుగా పార్టీ జెండా మోస్తూ వస్తున్న నా తండ్రి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఫొటో లేకుండా ఫ్లెక్సీ కడితే చింపేస్తా.. ఫ్లెక్సీ డిజైన్‌లో బీఆర్‌ఎస్‌కు చెందిన ఓ యువ నాయకుడి హస్తం ఉంది. పూటకో పార్టీ మారే మీరు మా తండ్రి ఫొటో పెట్టకుండా అవమానిస్తారా..? నేను చిన్నపిల్లగాడిలా కనిపిస్తున్నానేమో.. రాష్ట్రంలో నేను నంబర్ త్రీ.. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తర్వాత నేనే పెద్ద.. ఈ విషయంలో మల్‌రెడ్డి రాంరెడ్డి, మధు యాష్కీలకే కాదు రాహుల్ గాంధీకి చెప్పుకున్నా ఏమీ కాదు..' అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాగా, వైటీడీ ట్రస్టు బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మయాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ శివచరణ్‌రెడ్డిపై యాదవ సంఘం సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ యాదవ్‌కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# కిలోమీటరుకు 314 కోట్లు..!

**భారీగా పెరిగిపోతున్న మెట్రో రైలు ఫేజ్-2 అంచనా వ్యయం**

**పాత డీపీఆర్‌తో పోల్చితే వ్యయం రూ.1,915 కోట్లకు పైగా పెరుగుదల**

**తాజా సవరణలు, భూసేకరణ, ఇతర పనుల్లో జాప్యమే ప్రధాన కారణాలు**

**సెప్టెంబరు వరకు మెట్రో నిర్వహణ భారం ఎల్‌అండ్‌టీదే**



**హైదరాబాద్ సిటీ, జూలై 12**
హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ నిర్మాణ అంచనా వ్యయం భారీగా పెరిగిపోతోంది. గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన డీపీఆర్ ప్రకారం ఒక కిలోమీటరు నిర్మాణానికి రూ.269.83 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ ఏడాది పంపిన డీపీఆర్ ప్రకారం కిలోమీటరుకు రూ.314 కోట్ల వరకు వెచ్చించాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రం సూచనల మేరకు డీపీఆర్‌లో చేసిన సవరణలు త్వరగా పూర్తి కాకుంటే ఈ అంచనా మరింత పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. రెండో దశలో పార్ట్-ఏ, పార్ట్-బీ కింద మొత్తం 8 కారిడార్లతో 162.5 కిలోమీటర్ల మేర ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఇందుకోసం కిలోమీటరుకు రూ.269.83 కోట్ల చొప్పున రూ.43,848 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ప్రాజెక్టును 50:50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. పార్ట్-ఏకు సంబంధించిన డీపీఆర్‌ను 2024 నవంబరు 4న, పార్ట్-బీ డీపీఆర్‌ను 2025 జూలైలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఆ తర్వాత రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్‌సిటీ వరకు 39.6 కిలోమీటర్ల కారిడార్‌ను మూడో దశగా విడదీశారు. దీంతో 7 కారిడార్లతో 122.9 కిలోమీటర్ల మేర నిర్మాణానికి రూ.36,680 కోట్ల అంచనా వ్యయంతో సవరించిన డీపీఆర్‌ను ఈ ఏడాది కేంద్రానికి పంపారు. దాని ప్రకారం ఒక్కో కిలోమీటరు నిర్మాణానికి రూ.298 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. కానీ, కేంద్రం సూచనల మేరకు మెట్రో రైలు అధికారులు తాజాగా చేస్తున్న సవరణలతో ప్రాజెక్టు అంచనా వ్యయం మరో రూ.1,915 కోట్లు పెరిగి రూ.38,595 కోట్లకు చేరింది. ఈ లెక్కన కిలోమీటరుకు ఖర్చు రూ.314 కోట్లకు చేరుకుంది. భూసేకరణలో జాప్యం, అలైన్‌మెంట్లలో మార్పులతోనే నిర్మాణ అంచనా వ్యయం పెరిగినట్లు తెలిసింది. కాగా, రెండో దశకు సంబంధించిన అంచనాల మదింపు కోసం ఎస్‌బీఐ క్యాప్స్‌ను ఏర్పాటు చేస్తామని, గతంలో ఐడీబీఐ క్యాపిటల్ చేసిన అధ్యయనాన్ని ఈ సంస్థ పరిశీలిస్తుందని చెప్పిన కేంద్రం.. ఇప్పటివరకు దానిపై దృష్టి సారించలేదు. ఎస్‌బీఐ క్యాప్స్ త్వరగా ఏర్పాటు కాకుంటే అంచనా వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని మెట్రో అధికారులు అంటున్నారు.

**సెప్టెంబరు వరకు ఎల్‌అండ్‌టీ చేతిలోనే మెట్రో..**
మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం తీసేసుకున్నా.. మరికొంత కాలం దానిని ఎల్‌అండ్ టీ సంస్థే నిర్వహించాల్సి వస్తోంది. ప్రాజెక్టు టేకోవర్ కోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) నుంచి రావాల్సిన రుణం ఆగిపోవడం, రెండోదశ కారిడార్ల డీపీఆర్ ఆమో దం కోసం మరోసారి అధ్యయనం చేయాలని కేంద్రం ఇటీవల నిర్ణయించిన నేపథ్యంలో మొదటి దశ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ సంస్థ మరికొంత కాలం నిర్వహించక తప్పదని అధికారులు తెలిపారు. దాదాపు రూ.15 వేల కోట్లతో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసిన విష యం తెలిసిందే. ఇందులో ఎల్‌అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13,600 కోట్ల అప్పును తన పేరిట బదిలీ చేసుకునేందుకు ప్రభుత్వం ఏప్రిల్ 29న షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ (ఎస్‌పీఏ) చేసుకుంది. మిగతా రూ.1,400 కోట్లను హెచ్‌ఎండీఏ నుంచి చెల్లించాలని నిర్ణయించింది. ఆర్‌బీఐ, కేంద్రం పూచీకత్తుపై ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి తీసుకున్న రుణం రూ.13,600 కోట్లు జూన్ 15న రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమకావాల్సి ఉండగా.. జమకాలేదు. దీంతో ఎస్‌పీఏను సెప్టెంబరు వరకు పొడిగించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఎల్‌అండ్‌టీ సంస్థ నెలకు రూ.70 కోట్ల వరకు వడ్డీ చెల్లిస్తోంది. ఎస్‌పీఏను పొడిగించటంతో సెప్టెంబరు వర కు ఆ సంస్థే వడ్డీని చెల్లించాల్సి ఉంటుందని మెట్రో రైలు వర్గాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో ఏర్పాటవుతున్న ఎస్‌బీఐ క్యాప్స్ సంయుక్త కమిటీ మొదటి దశలోని మెట్రో ఆస్తులు, అప్పులు, భవిష్యత్ నిర్వహణ, ఆర్థిక బాధ్యతలు, అందులో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర వంటి అంశాలపై నివేదిక రూపొందించనుంది. ఆ నివేదిక ఆధారంగానే టేకోవర్‌పై కేంద్రం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కమిటీ నివేదిక సెప్టెంబరు నాటికి సమర్పించే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# దొడ్డు ధాన్యం వేలానికి సర్కారు అనుమతి

**టెండరు ద్వారా 10.40 లక్షల టన్నులు అమ్మాలని నిర్ణయం**



**హైదరాబాద్, జూలై 12**
రాష్ట్రంలో గడిచిన యాసంగి (2025-26 రబీ) సీజన్‌లో రైతుల నుంచి కొనుగోలు చేసిన దొడ్డు ధాన్యంలో 10.40 లక్షల మెట్రిక్ టన్నులను బహిరంగ మార్కెట్‌లో విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్టీఫెన్ రవీంద్ర తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. యాసంగిలో మొత్తం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో 62 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం ఉండగా.. కేంద్ర ప్రభుత్వం 51.60 లక్షల మెట్రిక్ టన్నులకు మాత్రమే అనుమతినిచ్చింది. దీనిని మిల్లింగ్ చేసి 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని.. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు అప్పగించాల్సి ఉంటుంది. కేంద్రం కోటా కింద ఈ మేరకు కేటాయించగా.. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) అవసరాల కోసం 13 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రానికి ఇవ్వాల్సిన కోటా పూర్తయిన తర్వాత 10.40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మిగులుతున్నట్లు అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు సర్కారు టెండర్ల పద్ధతిలో ఈ దొడ్డు ధాన్యం అమ్మకానికి ఆమోదం తెలిపింది.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో గంజాయి స్మగ్లింగ్

**ఈగల్ ఫోర్స్ ఆపరేషన్.. డ్రైవర్‌తో పాటు ముగ్గురి అరెస్టు**



**హైదరాబాద్, జూలై 12**
గంజాయి స్మగ్లింగ్ ముఠాలు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను వినియోగించుకుంటున్న విషయాన్ని ఈగల్ ఫోర్స్ అధికారులు ప్రత్యేక ఆపరేషన్‌లో బట్టబయలు చేశారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతంలో ఉన్న గంజాయి స్మగ్లర్లు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల డ్రైవర్లు, కండక్టర్లను తమ వల్లోకి లాగుతున్నారు. ఆకర్షణీయమైన కమీషన్ ఇస్తామని చెప్పి గంజా యిని బస్సుల్లో తరలిస్తున్నారు. మల్కన్‌గిరి నుంచి హైదరాబాద్ వస్తున్న బాబా బోలేనాథ్ ట్రావెల్స్ బస్సును వనస్థలిపురం సమీపంలో ఈగల్ బృందాలు ఆదివారం ఉదయం తనిఖీ చేశాయి. బస్సులో తరలిస్తున్న 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని బస్సు డ్రైవర్ కోమ్లకిల్, కండక్టర్ బాబు మడకామి, హెల్పర్ లక్ష్మణ్‌ను అరెస్టు చేశారు. గంజాయి రవాణాకు వాడిన బస్సును సీజ్ చేశారు. మల్కన్‌గిరిలో గంజాయిని బస్సులో వేసిన స్మగ్లర్ నుబీన్ పరారీలో ఉన్నాడని ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు.

## మన కాలపు మనస్సాక్షి

మలయాళ కవిత్వాన్ని ఒక విశాల నదిగా ఊహిస్తే, సచ్చిదానందన్ సుదూర మానవ అనుభవాల నుంచి సంద్రాల నుంచి ఆ నదిలో కలిసే ప్రవాహంలా కనిపిస్తాడు. చరిత్రలోని చేదు, ప్రవాసాల ధూళి, అనేక భాషల మాధుర్యం, మానవత్వపు అశాంత స్వప్నాలను వెంట తెచ్చుకునే కవితా ప్రవాహం అది. ఆయన కవిత్వ హృదయంలో మానవ స్వేచ్ఛ పట్ల అచంచలమైన నిబద్ధత ధ్వనిస్తుంది. రాజకీయ, సామాజిక, మత, భాషా, సాంస్కృతికాల్లో ఏ రూపంలో వచ్చిన అణచివేతనైనా ఆయన కవిత్వం ప్రశ్నిస్తుంది, ప్రతిఘటిస్తుంది. అయితే ఆ ప్రతిఘటన కేవలం నినాదంగా ఉండదు. కవిత్వంగా రూపాంతరం చెందుతుంది. మౌన నైతిక శక్తితో, లోతైన మానవీయతతో పాఠకుని మనసు తాకుతుంది. సచ్చిదానందన్ ఊహాజగత్తులో ప్రకృతిది కేంద్రస్థానం. చెట్లు, నదులు, పక్షులు, వర్షాలు, విత్తనాలు, ఋతువులు ఆయన కవితల్లో అలంకార వస్తువులు కావు. జీవంతో నిండిన రూపాలు. అవి మనుషులతో సంభాషిస్తాయి. వారి విధుల్లో భాగస్వాములవుతాయి. ఆయన కవిత్వంలో ప్రకృతి భూమితో విడిపోయిన మన బంధాన్ని గుర్తుచేసే జీవశక్తి. రవీంద్రనాథ్ ఠాగూర్ మానవ ఆత్మ వికాసంలో అనంతాన్ని అన్వేషించాడు. పాబ్లో నెరూడా సంఘర్షణలో చరిత్రను, ఆకలిలో విప్లవాన్ని కనుగొన్నాడు. ఆక్టావియో పాజ్ భాషా--ఏకాంతాల చిక్కుముడుల్లో దాగి ఉన్న ఆత్మను వెతికాడు. సచ్చిదానందన్ ఈ మూడు సంప్రదాయాలతో సంభాషిస్తూనే తన దైన ప్రత్యేక స్వరం నిలబెట్టుకున్నాడు. సచ్చిదానందన్ కవిత్వ చూపు భూమి వైపు, ఎడారులు దాటుతున్న శరణార్థుల వైపు, కనిపించని భారాలు మోస్తున్న కార్మికుల వైపు, దురాశ ఫలితంగా ముప్పులో ఉన్న అడవుల వైపు, యుద్ధ ఛాయల కింద చిక్కిన పిల్లల వైపు చూస్తుంది. నెరూడాలాగే అన్యాయాల పట్ల కవిత్వం మౌనంగా ఉండకూడదని సచ్చిదానందన్‌కు తెలుసు. అయితే ఆయన మంద్ర స్వరంలోని శక్తిని ఎంచుకుంటాడు. సచ్చిదానందన్ కవిత్వంలో ప్రతిఘటన బిగించిన పిడికిలి కాదు, తెరిచి ఉన్న గాయం. ఆయన అరిచి ఒప్పించడు, నిశ్శబ్దాన్నే మాట్లాడిస్తాడు. సచ్చిదానందన్ కవిత్వ ప్రత్యేకత 'నైతికతను' శ్రద్ధగా మలచడంలో ఉంది. ప్రతి జీవికి వినిపించే హక్కు ఉందన్న భావంతో రాస్తాడు. ఆయన కవితల్లో పక్షులు ప్రకృతి అలంకారాలు కావు, అవి స్వేచ్ఛగల పౌరులు. చాలామంది కవులు ప్రపంచం గురించి రాస్తారు. సచ్చిదానందన్ ప్రపంచాన్ని వింటాడు. అదే ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతుంది. నేటి ప్రపంచం ఒక మహా విమానాశ్రయంలా కనిపిస్తే దానినుండి లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు. కానీ చాలా కొద్దిమంది మాత్రమే నిజంగా గమ్యాన్ని చేరుకుంటున్నారు. దేశాలు తమ చుట్టూ కంచెలు కట్టుకుంటున్నాయి. మతాలేమో గోడల్ని నిర్మిస్తున్నాయి. మార్కెట్లు ప్రతిదాన్నీ వస్తువుగా మారుస్తున్నాయి. ఈ గందరగోళాల నడుమ సచ్చిదానందన్ కవిత్వం రాజకీయాల సరిహద్దుల్ని దాటి పలకరిస్తుంది పలవరిస్తుంది. కేరళ నుంచి పాలస్తీనాకు, లాటిన్ అమెరికా నుంచి ఆఫ్రికాకు, ఒక గ్రామీణ దారి నుంచి ప్రపంచ సంక్షోభాల వరకూ ప్రయాణిస్తూ మానవ గౌరవం అవిభాజ్యమన్న సందేశాన్ని మోస్తుంది. ఆయన కవితలు బాధకు జాతీయత ఉండదని గుర్తుచేస్తాయి. అందుకే అవి భాషల సరిహద్దులను దాటి ప్రతిధ్వనిస్తాయి. ఆయన కవిత్వమంతటా లోతైన పర్యావరణ చైతన్యం ప్రవహిస్తుంది. ప్రపంచంలో పర్యావరణ విపత్తు ముఖ్యమైన ప్రమాదంగా దేశాలు గుర్తించకముందే ప్రకృతి విధ్వంసమంటే మానవ విధ్వంసమే అని ఆయన గ్రహించాడు. ఆయన కవిత్వంలో ఒక చెట్టు నరికివేత కేవలం పర్యావరణ సంఘటన కాదు. భూమి మనిషి చరిత్రలో ఒక అధ్యాయం చెరిపివేయడమే. ఆ సున్నితత్వమే ఆయన కవిత్వానికి అరుదైన నైతిక స్పృహను స్పర్శను అందిస్తుంది. ఆయన మనిషిని ప్రకృతి నుంచి వేరుగా చూడడు, ప్రకృతిలో భాగంగానే చూస్తాడు. మానవ నాగరికతలో భాగంగా పక్షులు, నదులు, అడవులు, మన చుట్టూ నిశ్శబ్దంగా జీవించే అనేక జీవులతో మనం మరచిపోయిన బంధాన్ని పునరుద్ధరించడంలోనే మనిషి మనుగడ వుందని ఆయన కవితలు సూచిస్తాయి. ఆయన రచనల్లో– చెట్లు జ్ఞాపకాల భాండాగారాలు. నదులు కాలంలో ప్రవహించే జీవిత చరిత్రలు. స్థానికతకూ విశ్వజనీనతకూ మధ్య, వేర్లకూ వృక్షానికీ మధ్య, సాంస్కృతిక అస్తిత్వానికీ ప్రపంచ చైతన్యానికీ మధ్య నిరంతర సంభాషణ జరిపిన అరుదైన భారతీయ రచయితల్లో ఆయన ఒకరు. ఆయన కవిత్వం– విభజనలతో నిండిపోతున్న ఈ కాలంలో ఆతిథ్యంగా నిలుస్తుంది, గోడలు కడుతున్న చోట కిటికీలు తెరుస్తుంది,

## డబుల్ బెడ్రూమ్ గృహాల్లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి

# భూమి పూజ చేసిన కే హెచ్అర్






**నిజాంపేట్ జులై 12**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ డబుల్ బెడ్రూమ్ డిగ్నిటీ గృహాల సముదాయంలో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 45 లక్షల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి నిరంతర కృషి ఫలితంగా ఈ నిధులు మంజూరు కావడం పట్ల డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మల్టీపర్పస్ హాల్ నిర్మాణ స్థలంలో ప్రత్యేక భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కమిటీ సభ్యులు కొలన్ హన్మంత్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి,కాలనీ అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, "నిజాంపేట్ డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల సౌకర్యార్థం మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి రూ. 45 లక్షల నిధులు మంజూరు కావడం ఎంతో సంతోషకరం. పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, కాలనీల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఈ నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి కుత్బుల్లాపూర్ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు,సర్కిల్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు, సీనియర్ నాయకులు మౌళిశ్వర రావు, రఫియా బేగం కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసితులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం




**ములుగు జిల్లా జూలై 12**

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లో అవగాహన కల్పించాలని భాజపా ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని భాజపా కార్యాలయంలో ములుగు మండల కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు రాయించు నాగరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరికొండ బలరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు విస్తృతంగా వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు,ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు,దొంతిరెడ్డి రవి రెడ్డి,మండల ఉపాధ్యక్షులు హేమాద్రి,మండల ప్రధాన కార్యదర్శిలు లకావత్ రాజ్ కుమార్,కుక్కల పవన్ కళ్యాణ్,కార్యదర్శులు గుండెబోయిన శ్రీహరి గౌడ్, వేల్పుల రఘువీర్,యాట సాగర్, బద్దుల లక్ష్మి,కోశాధికారి వైనాల సంపత్,అప్పని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# "నేడు వందేళ్లకోసారి కలిసి వచ్చే మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం"

### -శివాభిషేకం,పూజలు చేసిన వారికి "మహా శైవాక్ష యోగం"




**నిజాంపేట్ జులై 12**

నేడు సోమవారము జేష్టమాస బహుళ చతుర్ధశి - (మాసశివరాత్రి) మరియు పరమేశ్వరుని జన్మ నక్షత్రము (ఆరుద్రా నక్షత్రము) అన్నీ కలగలిసి ఒకటేరోజు రావడం చాలా అరుదుగా వందేళ్లకోసారి జరుగుతుంది. ఈ రోజూ శివాలయాలలో, అభిషేకం, పూజ చేసిన వారికి 'మహా శైవాక్ష యోగం' కలుగుతుందని శాస్త్రాలు తెలుపుతున్నందున ఈ శుభ సందర్భంగా నిజాంపేట్ శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి (శివాలయం) ఆలయం నందు భక్తార్థుల సేవార్ధం ఆలయ వ్యవస్థాపక ఏనుగుల వారి కటుంబం ప్రత్యేక పూజలను ఏర్పాటు చేసింది. ఉదయం 5గంటల నుండి "మహాదేవునికి" ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకాలు ప్రారంభము అయి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్విరామముగా జరుగుతాయి. భక్తులందరూ (మగవారు) సాంప్రదాయ వస్త్రములు ధరించి స్వయంగా మీరే పరమేశ్వరునికి మీస్వహస్తములతో అభిషేకములు చేసుకునే అవకాశము మన దేవాలయము నందు ఉంది గమనించగలరు.తదుపరి మధ్యాహ్నం 12.30 గంటలకు విశేషముగా (అన్నప్రసాద) వితరణ జరుగుతుంది. సాయంత్రం ప్రధోషకాల సమయములో సరిగ్గా 6గంటలకు (మాసశివరాత్రి) ప్రధోషకాల అభిషేకాలు, ఏకకాలములో "పరమేశ్వరుడు-నందీశ్వరునకు" ప్రత్యేక పూజలు పంచహారతులు సమర్పణ, తదుపరి రాత్రి 7గంటలకు (ఆరుద్రా నక్షత్రమును) పురస్కరిం చుకుని ప్రధోషకాల అర్చనలు, (సహస్ర ధీపాలంకరణ సేవ), తదుపరి (ఊంజల పవళింపు సేవ), తీర్ద-ప్రసాద వితరణలు ఇత్యాధి కార్యక్రమాలు విశేషముగా జరుగనున్నాయి. కావున అటువంటి పరమ పవిత్రమైన, మహత్తరమైన విశేషమైన పరమేశ్వరునికి ప్రీతికరమైన రోజును పురస్కరించుకుని భక్తార్దులు, దాతలు, సేవకులు అందరూ అధిక సంఖ్యలో మన దేవాలయమునకు విచ్చేసి "పరమేశ్వరుడు - అమ్మవారిని" విశేషముగా సేవించుకుని దేవాలయ అభివృద్ధిలో భాగస్వామ్యము అవుతూ (రాజగోపురము నిర్మాణమునకు, అన్నదానమునకు) భక్తార్దులందరూ మీకు తోచిన విధముగా ధన,వస్తు రూపములో సహకరించి సంపూర్ణ "మహాదేవుని" అనుగ్రహమును పొందగలరని ఆలయ ప్రధాన అర్చకులు ఒక ప్రకటన లో తెలిపారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కన్నాయిగూడెం జూలై 12**

కన్నాయిగూడె[illegible] దేవాదుల ప్రాజెక్ట్ రా[illegible] ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ తో కలిసి పరిశీలించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ప్రణాళిక,విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నాయిగూడెం దేవాదుల ప్రాజెక్ట్ పరిశీలన పర్యటన సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్ట్ ఆవరణలో అధికారుల సమావేశ ప్రాంతాన్ని హెలిపాడ్,గోదావరి నది వ్యూ పాయింట్ ను పరిశీలించి,అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి,ఇర్రిగేషన్ ఈ ఈ శంకరయ్య,నారాయణ,ఆర్డిఓ కృష్ణవేణి,డిపిఓ వెంకయ్య ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బహుజన సమాజ్ పార్టీ సమీక్షా సమావేశం



నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ-సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా అధ్యక్షులు జగన్, చెరుకు రాజ్యం, చింతకుంట రాజేశ్వర్ ఆధ్వర్యంలో ముధోల్ నియోజకవర్గం కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బైంసా పట్టణంతోపాటు కుబీర్, బైంసా ముధోల్, కాన ర్ తదితర తో పాటు ఆయా గ్రామాల బీఎస్పీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.... సమావేశంలో శ్రీ వాఘ్మారే విలాస్ని ముధోల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది.ఈ సందర్భంగా వాట్ మరి విలాస్ మాట్లాడుతూ... ఇలాంటి అవకాశం కల్పించినందుకు బీఎస్పీ జిల్లా నాయకులకు అలాగే ముధోల్ నియోజక వర్గం నుండి వచ్చిన బీఎస్పీ కార్యకర్తలకు వారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.... అదేవిధంగా నిర్మల్ జిల్లా నాయకుల నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, బహుజన సమాజ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొని మరెన్నో విజయాలు సాధిస్తానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జూలై 12**

ములుగు కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక,విద్యుత్ శాఖల మంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ప్రాజెక్టు సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు మంత్రుల పర్యటన సమావేశానికి హాజరు కావలసి ఉంటుందని,సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు.వచ్చే సోమవారం యధావిధిగాప్రజావాణి కార్యక్రమము ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# 'సీఎం విజయ్'
# ముందున్న సామాజిక కర్తవ్యం


తమిళనాడు రాజకీయాలంటే సామాజిక న్యాయం, స్వయం గౌరవం, వెనుకబడిన వర్గాల సాధికారత, కుల వ్యతిరేక పోరాటాలే గుర్తుకొస్తాయి. పెరియార్ నాయకత్వంలోని ద్రావిడ ఉద్యమం బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సవాలు చేసి, విద్య ఉద్యోగ అవకాశాలను విస్తరించి, వెనుకబడిన వర్గాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచింది. ఒక మౌలికమైన ప్రశ్న ఏమిటంటే-- దశాబ్దాలుగా సాగిన ఈ ప్రయాణం కుల నిర్మూలన అనే అంతిమ లక్ష్యాన్ని ఎంతవరకు చేరుకుంది? రాజకీయ అధికార మార్పు జరిగినంత మాత్రాన క్షేత్రస్థాయిలో సామాజిక సంబంధాలు మారిపోయాయా? ఈ ప్రశ్నకు సమాధానం వెతికినప్పుడు తమిళనాడు సమాజంలోని వైరుధ్యాలు బయటపడతాయి. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం దళితులపై నమోదైన అఘాయిత్య కేసులు ఏటా పెరుగుతూనే ఉన్నాయి. కోర్టుల్లో వేలాది కేసులు పెండింగ్‌లో ఉండటం, శిక్షల శాతం తక్కువగా ఉండటం ఆందోళనకరం. 'ఎవిడెన్స్' వంటి సంస్థల అధ్యయనాలు గ్రామీణ తమిళనాడులో ఆలయ ప్రవేశంపై ఆంక్షలు, రెండు గ్లాసుల విధానం, వేర్వేరు శ్మశానాల వినియోగం వంటి రూపాల్లో అంటరానితనం ఇంకా సజీవంగానే ఉందని చూపిస్తున్నాయి. చట్టపరంగా నిషేధమైన వివక్ష సామాజిక ఆచారాల రూపంలో కొనసాగుతుండటం చూస్తుంటే, సమానత్వం కేవలం రాజకీయ నినాదంగానే మిగిలిందా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఈ సమస్యకు మూలాలు కేవలం రాజకీయ అధికారంలో మాత్రమే కాదు, గ్రామీణ భూయాజమాన్యంలో ఉన్నాయి. గ్రామీణ సమాజంలో భూమి కేవలం ఆస్తి కాదు; అది ఆర్థిక శక్తికి, సామాజిక ప్రతిష్ఠకు, స్థానిక ఆధిపత్యానికి మూలాధారం. ద్రావిడ ఉద్యమం వల్ల బ్రాహ్మణ ఆధిపత్యం తగ్గినప్పటికీ, గ్రామీణ ఆర్థిక, సామాజిక నిర్మాణాలు పూర్తిగా ప్రజాస్వామీకరణ కాలేదు. కావేరి డెల్టా, కొంగు ప్రాంతం, దక్షిణ తమిళనాడులోని కొన్ని ఆధిపత్య మధ్యస్థ/ వ్యవసాయ కులాల చేతుల్లోనే భూమి, స్థానిక అధికారం కేంద్రీకృతమయ్యాయి. అందువల్ల నేడు తమిళనాడులో జరుగుతున్న కుల ఘర్షణలు కేవలం అగ్రవర్ణాలు-దళితుల మధ్య కాకుండా, క్షేత్రస్థాయిలో ఆర్థిక, రాజకీయ శక్తి కలిగిన ఆధిపత్య ఓబీసీ వర్గాలు-దళితుల మధ్య జరుగుతున్నాయి. బ్రాహ్మణ వ్యతిరేకత ఒక్కటే కుల నిర్మూలనకు సరిపోదు; సమాజంలోని ప్రతి స్థాయిలో ఉన్న ఆధిపత్య నిర్మాణాలను ప్రశ్నించే ధైర్యం అవసరం.

మన సమాజం

తెలుగు డిజిటల్ దినపత్రిక

సోమవారం, జులై 13, 2026

# తక్కువ వడ్డీతో లోన్ కావాలా.. ఇలా చేయండి!



జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఏడాది క్రితం రూ. 40 వేలు ఉన్న పసిడి ధర ప్రస్తుతం రూ. లక్షకు పైగా పెరిగిపోయింది. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధరలతో పుత్తడి ప్రియులు షాక్‌కు గురవుతున్నారు. బంగారం కొందామంటే అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారతీయులు ముఖ్యంగా బంగారం అంటే చాలా విలువ ఇస్తారు. దేశంలోని మహిళలు బంగారు ఆభరణాలు ధరిస్తారు. పేదవారి నుంచి ధనికులు వరకు తమకు వీలైనంత బంగారం కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా మహిళలకు సారీ ఫంక్షన్, పెళ్లి సమయంలో కట్నంగా బంగారు ఆభరణాలు అందజేస్తారు. దీంతో బంగారం వాడకం మిగితా దేశాలతో పోలిస్తే మనదేశంలోనే ఎక్కువ. ఇక డిమాండ్‌కు తగ్గట్టుగానే ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. ధరల పెంపుతో ప్రతి ఒక్కరూ బంగారాన్ని ఇన్వెస్ట్ చేయడం ప్రారంభించారు. కేవలం ఆభరణంగా, పెట్టుబడిగానే కాకుండా ఆర్థిక అవసరాల్ని వేగంగా తీర్చే నగదు వనరుగా బంగారం మారడంతో తాకట్టు పెట్టడం ద్వారా కూడా లోన్లు పొందొచ్చు. గత జూన్ వరకు చూస్తే భారతీయుల దగ్గర బంగారం నిల్వలు 34,600 టన్నులకు చేరాయని.. దీని విలువ చూస్తే ఏకంగా రూ. 335 లక్షల కోట్లుగా ఉంటుందని అమెరికా ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. ఎక్కువ భాగం ఇంట్లోని లాకర్లలో నిరుపయోగంగా ఉంటున్నట్లు తెలిపింది. ఈ మధ్య బంగారం ధరలు పెరుగుతున్నందున గోల్డ్ ని అమ్మేందుకు బదులు లోన్ రూపంలో తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యత రగతి ప్రజలు గోల్డ్ లోన్ తీసుకు నేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సంస్థ తెలిపింది. ముఖ్యంగా లోన్ తీసుకునేవారు పర్సనల్ లోన్, క్రెడిట్ కార్డుల కంటే బంగారం తాకట్టు పెట్టి లోన్ పొందుతున్నారు. పర్స నల్ లోన్, క్రెడిట్ కార్డుల ద్వారా ఎక్కువ వడ్డీ పడుతుంది. అదే గోల్డ్ లోన్ తీసుకుంటే వడ్డీ తక్కువగా ఛార్జ్ చేస్తారు. అధిక వడ్డీ కంటే తక్కువ వడ్డీ పడుతున్నందున బంగా రం తాకట్టుపెట్టి లోన్ తీసుకునేం దుకు ముందుగా ఆలోచిస్తున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటం టే.. ఇక్కడ క్రెడిట్ స్కోర్, ఇన్ కమ్ ఉండాల్సిన పని లేదు. దీంతో బంగారంపై లోన్ కి ఎలాంటి రిస్క్ ఉండదు. బంగారం విలువను బట్టి అందులో 70-85 శాతం లోన్ ఇస్తారు. ఇక బ్యాంకులు లోన్ కూడా త్వర గానే ఇస్తారు. ఆభరణాల నాణ్య త పరిశీలించి.. బ్యాంకులు గంటల వ్యవధిలోనే లోన్ మంజూరు చేస్తా యి. ఇతర పర్సనల్ లోన్, ఎడ్యుకేషన్ లోన్, వెహికిల్ లోన్ వంటి వాటితో పోలిస్తే.. గోల్డ్ లోన్ వడ్డీ రేట్లు చాలా తక్కువగా (కనీసం 10-18 శాతం) ఉండనున్నాయి. బంగారు రుణాల చెల్లింపులపై ఈఎంఐ లేదా వడ్డీని నెలవారీగా కా కుండా 3/6 నెలలకు ఓసారి చెల్లిం చవచ్చు. అంతేకా కుండా లాస్ట్ పేమెంట్ లో అసలు చెల్లించే బుల్లెట్ పేమెంట్ ఆప్షన్ ద్వారా కూడా సెటిట్ మెంట్ చేసుకోవచ్చు.

## రోజుకు రూ. 200 మీది కాదనుకుంటే..

# లక్షన్నర మీ సొంతం.. ఎలాగంటే..



ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు భవిష్యత్తు అవసరాల కోసం నగదు పొదుపు చేస్తున్నారు. నగదు పొదుపు చేసేందుకు బ్యాంకుల్లో అనేక పథకాలు ఉన్నా.. చాలా మంది పోస్టాఫీస్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇందులో నగదు పెడితే ఎక్కడికి పోదనే ఒక నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. నగదు పొదుపు కోసం పోస్టాఫీస్‌ల్లో చాలా పథకాలు ఉన్నాయి. అందులో ఒకటి ఆర్డీ.. అంటే రికరింగ్ డిపాజిట్ పథకం. కేవలం రోజుకు రూ. 200 కడితే.. నెలకు రూ. 6 వేలు అవుతుంది. అలా రెండేళ్లు కట్టాలి. మొత్తం రూ.1,44000 అవుతుంది. దీనికి 6.7 శాతం వడ్డి అదిస్తుంది. అంటే రూ.10,112 వస్తుంది. అంటే రెండేళ్ల తర్వాత మొత్తం రూ. 1,54112 వస్తుంది. ఒక వేళ.. మీకు అత్యవసరంగా నగదు అవసరమైతే.. మీ మొత్తం డిపాజిట్‌లో 50 శాతం వరకు రుణం పొందవచ్చు. ఇక పోస్టాఫీస్‌లో ఆర్డీ కట్టేందుకు ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్లు కాల పరిమితి ఉంటుంది. మనం ఎన్నేళ్లకు నగదు కడితే అందుకు తగ్గట్టుగా వడ్డీ వస్తుంది. ఉదాహరణకు.. ఐదేళ్లకు ఆర్డీ కడితే..60 నెలల తర్వాత తీసుకోవచ్చు. అలా కాకుండా దానిని మరో ఐదేళ్ల వరకు పెంచుకునే వెలుసుబాటు ఉంది. దీంతో అధిక వడ్డీ వస్తుంది. అలా లక్షాధికారిగా సులువుగా కావచ్చు. అయితే 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారు.. ఈ ఆర్డీ ఒపెన్ చేసేందుకు అర్హులు. ఏ పోస్టాఫీస్‌లో అయినా ఈ ఖాతా తెరవవచ్చు. ఒక వేళ పిల్లలు మైనర్లు అయితే.. పిల్లల పేరు మీద వారి తల్లిదండ్రులు ఖాతా తెరవవచ్చు. ఇది నమ్మకమైన పొదుపునకు సులువైన మార్గం.

# భారత్‌కు బడా బ్యాంకులు కావాలి



ముంబై: భారత్‌లోనూ ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకు ల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), సంబంధిత బ్యాంకులతో చర్చిస్తున్నట్టు వెల్లడించారు. ఎస్‌బీఐ 12వ బ్యాంకింగ్ అండ్ ఎకనామిక్ కాంక్లేవ్- 2025 సదస్సులో ఆమె ఈ విషయం చెప్పారు. మన దేశంలో ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకుల ఏర్పాటుపై తుది నిర్ణయం తీసుకునేందుకు చాలా కసరత్తు చేయాల్సి ఉంటుందని సీతారామన్ తెలిపారు. ఇందుకు అవసరమైన సలహాలు, సూచనల కోసం ఆర్‌బీఐ, బ్యాంకులతో చర్చిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ లేదా విలీనాల ద్వారా ప్రభుత్వం ఇందుకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకులను మన దే?శంలో ఏర్పాటు చేయడం ఎలా? అనే అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించలేదు. దీంతో ప్రస్తుతం ఉన్న 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ)ను మరింత కుదించి ఏర్పాటు చేస్తారా? లేక వేరే మార్గమేదైనా ఆలోచిస్తారా? అనే అంశంపై స్పష్టత రావడం లేదు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) వంటి పీఎస్‌బీల ప్రైవేటీకరణకు నీతి ఆయోగ్ నాలుగేళ్ల క్రితమే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉద్యోగ సంఘాల వ్యతిరేకత, ఇతర సమస్యల కారణంగా గత నాలుగేళ్లుగా ఈ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో ఐఓబీ, సీబీఐతో పాటు మరో రెండు పీఎస్‌బీలను ఆర్థికంగా బలంగా ఉన్న ఇతర పీఎస్‌బీల్లో విలీనం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు వినిపిస్తున్నాయి. మరో ఐదేళ్లలో ప్రపంచంలోని టాప్-10 బ్యాంకుల్లో ఒకటిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఇదే సదస్సులో ప్రసంగించిన ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చెప్పారు. గురువారం తమ బ్యాంకు షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ 10,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.8.86 లక్షల కోట్లు) చేరినట్టు ఆయన వెల్లడించారు. కాగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రస్తుత 20 శాతం నుంచి 49 శాతానికి పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని ఆయన కోరారు. దీనివల్ల ప్రభుత్వ-ప్రైవేట్ బ్యాంకుల మ?ధ్య మరింత సమతుల్యత ఏర్పడుతుందన్నారు. ఆ పీఎస్‌బీల ప్రైవేటీకరణతో దేశ ప్రయోజనాలకు, ఆర్థిక సమ్మిళితానికి ఎలాంటి ముప్పు లేదని ఇటీవల కేంద్ర ఆర్తిక మంత్రి సీతారామన్ చేసిన వ్యాఖ్యలపై బ్యాంకింగ్ ఉద్యోగ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పీఎస్‌బీలను ప్రైవేటీకరించడం ముమ్మాటికీ దేశ, సామాజిక ప్రయోజనాలకు ముప్పని బ్యాంకింగ్ ఉద్యోగులకు సంబంధించిన తొమ్మిది యూనియన్లకు ప్రాతినిధ్యం వహించే యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఒక ప్రకటన లో తెలిపింది. దీనివల్ల ఉద్యోగ భద్రతతో పాటు బ్యాంకుల్లోని ప్రజల సొమ్ముకూ ఎలాంటి భద్రత ఉండదని హెచ్చరించింది. ప్రైవేటీకరణ కంపెనీలకు మేలు చేస్తుందే తప్ప, ప్రజలకు కాదని స్పష్టం చేసింది. ప్రభుత్వాలు బ్యాంకింగ్ రంగాన్ని సామాజిక, రాజ్యాంగ బాధ్యతగా చూడాలే తప్ప, లాభాల కోసం చేసే వ్యాపారంగా చూడకూడదని యూఎఫ్‌బీయూ కోరింది. ఏ పీఎస్‌బీని ప్రైవేటీకరించబోమని ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది.

# రోజుకు రూ.6తో నుంచి రూ. 40 లక్షల లబ్ధి పొందవచ్చని మీకు తెలుసా?





రోజుకు కేవలం ఆరు రూపాయల కంటే తక్కువ.. రూ.5.48 ఖర్చుపెట్టండి. అదే మీకు ఆపదలో ఎంతో అండగా నిలుస్తుంది. మీ ఎస్బీఐ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ ద్వారానే రోజుకు ఈ మొత్తాన్ని చెల్లించి రూ.40 లక్షల బెనిఫిట్ పొందవచ్చు. ఈ పాలసీ పొందడానికి ఖాతాదారుడు ఏడాదికి రూ.2000 ప్రీమియం చెల్లించాలి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని అందిస్తోంది.

మీరు ఏడాదికి రెండు వేలు చెల్లిస్తే, రూ. 40 లక్షలు, ఏడాదికి వెయ్యి చెల్లిస్తే రూ. 20 లక్షలు, లేదూ.. ఏడాదికి వంద రూపాయలు మాత్రమే చెల్లిస్తే, రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ అనుబంధ సంస్థ అయిన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో తమ ఖాతాదారులకు సమగ్రమైన, చౌకైన ఈ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని అందిస్తోంది. ఇది అనుకోని ప్రమాదాల బారిన పడ్డప్పుడు ఎంతో ఊరటనిస్తుంది. రోడ్డు, విద్యుత్తు ప్రమాదాలు, వరదలు, భూకంపాల వంటి ప్రకృతి విపత్తులు.. యాక్సిడెంట్స్, పాముకాటు వంటి కారణాలతో మరణించినా బాధితుడు సూచించిన నామినీకి రూ.40 లక్షలు, ఎస్‌బీఐ అందిస్తుంది. నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. 18 ఏళ్ల వయసు నుంచి 65 ఏళ్ల వయసు లోపు వారికి అర్హత ఉంటుంది. ఈ తరహా స్కీమ్స్ ఇతర బ్యాంకులు కూడా తమ ఖాతాదారులకు అందిస్తున్నాయి. హెల్త్ పరంగానే కాదు, ఇతర రంగాలకు కూడా తక్కువ ప్రీమియంతో ఎస్బీఐ ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పిస్తోంది.


# ధనవంతులు కావాలనుకుంటే..

# ఇవిగో సింపుల్ చిట్కాలు..



దేశంలో అత్యధిక శాతం మంది ప్రజలు మధ్య తరగతి జీవులే. ఉద్యోగంలో నెల నెల వచ్చే రాబడిలో ఎంతో కొంత దాచుకోవాలని అనుకుంటారు. తీరా జీతం వచ్చాక.. ఇంటి అద్దె, పాలు, నిత్యావసర వస్తువు కొనుగోలు చేయడానికే అది సరిపోతుంది. ఇక పండగ వేళ ఏదో ఆఫర్ ఇస్తున్నారంటూ ఫ్రీజ్, బైక్ లేదా మరో వస్తువు కొనుగోలు చేస్తారు. అది కూడా ఈఎంఐ పెట్టి మరీ కొంటారు. దీంతో ప్రతి నెలా ఈఎంఐ కింద కొంత నగదు తప్పకుండా చెల్లించాల్సి వస్తుంది. దాంతో నెల మధ్యలోనే జేబు ఖాళీ అయిపోతుంది. ఇంట్లో అవసరాల కోసం అప్పుల వేట ప్రారంభమవుతుంది. మధ్య తరగతి జీవులు ప్రతి నెలా పడే పాట్లే ఇవి. అయితే దీని నుంచి బయట పడాలంటే.. జీతం పెరగకపోయినా పర్వాలేదు. కానీ, కొన్ని అలవాట్లు మార్చుకోవాలని ఆర్థిక రంగ నిపుణులు సూచిస్తున్నారు. ఆ అలవాట్లను మార్చుకుంటే.. ధనవంతులుగా మారతారని వారు స్పష్టం చేస్తున్నారు. మరి మార్చుకోవాల్సిన అలవాట్లు ఏంటి.. నిపుణులు ఏం చెబుతున్నారనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో క్రెడిట్ కార్డులు వినియోగం భారీగా పెరిగిపోయింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి, తమకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడానికి క్రెడిట్ కార్డులు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. క్రెడిట్ మొత్తాన్ని ఈఎంఐగా మార్చుకుని కట్టేస్తున్నారు. దీంతో నెలవారీ ఖర్చుల భారం భారీగా పెరిగిపోతుంది. ఇలా క్రెడిట్ కార్డులను విచ్చలవిడిగా వినియోగించడం, అప్పులు చేయడం వల్ల ఆర్థికంగా కుదేలవుతారని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. సంపాదనంతా అప్పులు తీర్చేందుకే సరిపోతుందని.. పొదుపు చేయడం కష్టతరం అవుతుందంటున్నారు. అత్యవసర నిధి ఉండాలి. ఎప్పుడైనా అనారోగ్య సమస్య తలెత్తవచ్చు. లేదా ఉద్యోగం కోల్పోవచ్చు. అలాంటి సమయంలో ఈ అత్యవసర నిధి కీలకంగా మారుతుంది. అయితే, కొందరి వద్ద అత్యవసర నిధి ఉండదు. దీంతో అవసరమైనప్పుడు అప్పుల కోసం చూస్తుంటారు. తెలిసిన వారిని, తెలియని వారిని అప్పులు అడుగుతుంటారు. మరి అప్పు దొరుకుతుందా అంటే కష్టమే అని చెప్పాలి. పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పలేం. అందుకే.. ముందు చూపుతో వ్యవహరిస్తూ కనీసం 6 నెలల ఖర్చులకు సంబంధించిన డబ్బును ఆదా చేసుకోవడం ఉత్తమమైన మార్గం. లేదంటే.. అత్యవసర సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మరికొందరు ప్రజలు.. ఇతరులతో పోల్చుకుంటూ సమస్యలను ఏరికోరి తెచ్చుకుంటారు. తమ పొరుగువారికి కారు ఉంటే.. మనకు కూడా ఆ వాహనం ఉండాలనుకుంటారు. ఆ క్రమంలో హోదా కోసం కార్లు, ఖరీదైన గాడ్జెట్‌లను కొనుగోలు చేస్తారు. సరిపడా డబ్బు, ఆదాయం లేకపోయినా రుణాలు తీసుకుని మరీ నచ్చినవి కొనుగోలు చేస్తుంటారు. దీని ఫలితంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుపోతారు. ఇంకేముంది.. ఆందోళన, ఒత్తిడి సదరు వ్యక్తుల జీవితంలో భాగమైపోతుంది. అందుకే.. గొప్పలకు పోవద్దని, ఉన్నదాంట్లో సర్దుకుని జీవించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక ఎందులో అయినా పెట్టుబడి పెట్టేటప్పుడు ముందస్తు ప్లాన్ అనేది ఉండదు. క్రిప్టో, స్టాక్ ఎక్స్చేంజ్ఇ అంటూ బ్బడిముబ్బడిగా ఎందులోపడితే అందులో పెట్టుబడులు పెట్టేస్తుంటారు. కనీస అవగాహన, ప్లాన్ లేకుండా పెట్టుబడులు పెట్టడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. అందుకే.. పెట్టుబడులు పెట్టేముందు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. ఎందులో పెట్టుబడి పెడితే ప్రయోజనం కలుగుతుందో, లాభాలు వస్తాయో పరిశీలించాలి. ఆ తరువాత పెట్టుబడులు పెట్టాలని హితవు చెబుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఎస్ఐపీలలో ఇన్వెస్ట్‌మెంట్ల గురించి తెలుసుకుని ఇన్వెస్ట్ చేస్తే మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని అంటున్నారు. మొత్తం మీద మధ్యతరగతి ప్రజలు.. వచ్చిన జీతాన్ని చాలా జాగ్రత్తగా ఖర్చు చేయాలి. అంటే.. తొలుత చిన్న చిన్న అప్పులు ఉంటే వాటిని తీర్చేయాలి. ఆ తర్వాత ఇంటికి కావాల్సిన సరుకులు తెచ్చుకోవాలి. ఇక మిగిలిన నగదులో కొంత సొమ్ము బ్యాంక్ లేదా పోస్టాఫీసుల్లో నెలనెల దాచుకోవాలి. ఏ రోజు ఏ అనారోగ్యం మనల్ని చుట్టు ముడుతుందో తెలియదు. ఈ నేపథ్యంలో పదో పరకో దాచుకోవాలి. ఒక వేళ అత్యవసరమై అప్పు తీసుకోవాల్సి వస్తే మాత్రం తొలుత జీవిత భాగస్వామితో చర్చించి ఒక నిర్ణయానికి రావాలి. ఆ తర్వాత ముందుకు అడుగు వేయాలి. అప్పుగా తీసుకున్న నగదు.. చాలా జాగ్రత్తగా ఖర్చు చేయాలి. ఇలా ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళితే మధ్య తరగతి వారు సైతం సంపన్న వర్గం జాబితాలో చేరేందుకు ఎక్కువ సమయం పట్టదని నిపుణులు చెబుతున్న మాట.

# అధిక ఫ్యాట్ పాలు తాగితే గుండె ఆరోగ్యం పాడవుతుందా.. నిజాలు తేల్చేసిన నిపుణులు..



పాలు, పాల ఉత్పత్తులు ఎంత ముఖ్యమైనవో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. క్యాల్షియం, ప్రోటీన్లు, విటమిన్లు సహా శరీరానికి కావాల్సిన అనేక పోషకాలు వీటి నుంచి లభిస్తాయి. ముఖ్యంగా చిన్న పిల్లల ఎదుగుదలకు పాలు ఎంతగానో తోడ్పడతాయి. అయితే, చాలా మందిని ఓ భయం ఏళ్ల తరబడి నుంచి వెంటాడుతోంది. అధికంగా ఫ్యాట్ ఉన్న పాలు తాగితే దమనుల్లో కొవ్వు పేరుకుపోయి గుండె సంబంధిత సమస్యలు వస్తాయని ఆందోళనకు గురవుతుంటారు. అయితే, ఇందులో ఎంతవరకు నిజముందనే విషయాలను పరిశోధకులు తేల్చేశారు. తాజాగా జరిగిన అధ్యయనంలో దీనికి సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాలు, పాల ఉత్పత్తులు వినియోగించే వారిపై కార్డియా ఓ అధ్యయనం చేసింది. యుక్త వయస్సులో ఉన్నవారు పాలు, పాల ఉత్పత్తులు వినియోగించినప్పుడు వారి గుండె ధమనుల్లో కాల్షియం పేరుకుపోవడానికి గల సంబంధాన్ని సైంటిస్టులు పరిశోధించారు. ఎందుకంటే దమనుల్లో క్యాల్షియం పేరుకుపోవడం అనేది గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అయితే, ఫుల్ ఫ్యాట్ పాలు గుండెకు ఎలాంటి నష్టం కలిగించకపోగా దమనుల్లో కాల్షియం పెరుకుపోకుండా కొంతమేర రక్షణ కల్పిస్తుందని తేల్చారు. 1980 దశకం నుంచి 3 వేల మందికి పైగా వ్యక్తు లను ఈ పరిశోధనలో భాగం చేశారు. దాదాపు 25 ఏళ్లపాటు వారిపై అధ్యయనం చేశారు. ప్రయోగంలో పాల్గొన్న 3,110 మందిలో కేవలం 904 మందిలోనే క్యాల్షియం పేరుకుపోయినట్లు గుర్తించారు. ఆ తర్వాత పరిశోధకులు మరింతగా అధ్యయనం చేసి వారి ఆహారపు అలవాట్లను పరిశీలించగా.. ఫుల్ ఫ్యాట్ పాలు, పాల ఉత్పత్తులు తీసుకున్న వారిని దమనుల్లో క్యాల్షియం అతి తక్కువగా పేరుకుపోయిందని గుర్తించారు. దీంతో తక్కువ ఫ్యాట్ కలిగిన పాలు, పాల ఉత్పత్తులు వాడిన వారితే పోలిస్తే ఎక్కువగా ఫ్యాట్ ఉన్న పాలు, పెరుగు, చీజ్ వంటివి వాడిని వారిలో నష్టం తక్కువగా ఉందని తేల్చారు. అయితే, ఫుల్ ఫ్యాట్ పాలు తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందని ఈ అధ్యయనం నిరూపించలేదని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అధ్యయనం కేవలం ఫ్యాట్ పాలు, పాల ఉత్పత్తులు వినియోగించే వారి దమనుల్లో పేరుకుపోయే క్యాల్షియం గురించి మాత్రమే వివరిస్తుందని అంటున్నారు. ఆహారపు అలవాట్లు, వ్యాయామం, జన్యు సంబంధ అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని సూచిస్తున్నారు. సమతుల్య ఆహారంతో పాటు పాల ఉత్పత్తులు తీసుకోవాలే కానీ అధికంగా వాటిని వియోగించమూ మంచిది కాదని చెబుతున్నారు.

# వాళ్లు కొంటున్న బంగారం చూస్తే అబ్బురపడాల్సిందే..



బంగారం ధరలు ఇటీవలి కాలంలో చుక్కలనంటుతున్నాయి కదా.. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ మేలిమి బంగారం ధర 4379 డాలర్ల స్థాయికి చేరడం. ఇక దేశంలో10 గ్రాముల బంగారం ధర 1.32 లక్షలకు చేరింది. ఎందుకిలా బంగారం ధర పైపైకి పోతోంది అన్నది తెలుసుకోవాల్సిన అవసరం ప్రతీ వినియోగదారుని మీదా ఉంది. దేశంలో బంగారం ధర బాగా పెరిగిపోవడానికి ఒక కారణం పండుగల సీజన్ అయితే, మెయిన్ రీజన్.. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారం కొనడం.

ఈ ఏడాది 2025, సెప్టెంబర్ నెలలోనూ వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు భారీగానే బంగారం కొన్నాయి.